


# యద్దనపూడి సులోచనారాణి

"వెరీ గుడ్. రేఖా—యిప్పుడు వెయ్యి నీ ముక్క—" తన చేతిలో వున్న అంగాంగా విసనకర్రలా అమర్చుకున్న పేక ముక్కల్ని సగర్వంగా చూస్తూ అంది అరవింద.

"ఆ! సారీ." నుదురు ముడుచుకున్న మొహంతో ముక్క వేయబోయిన రాధ హాల్లో శేఖర్ గొంతు వినిపించటంతో చటుక్కున ఆగిపోయి వదినగారి ముఖంలోకి అనుమానంగా చూసింది.

"మా అన్నయ్యలా వుంది. అప్పుడే వచ్చేశారేమిటి—ఆ! కాని కాని—వెయ్యి. ఆటమంచి పట్టులో వుంది ఆలస్యం చెయ్యకు—" అంది అరవింద.

"కాదు లే—అన్నయ్య—యింకేమయినా వుంటా—పేక చూశాడంటే తంతాడు." తన చేతిలో ముక్కల్ని గబగబా బల్లమీద వాటిలో కలిపేసింది రాధ.

"ఆగాగు—ఏమిటది—ఆయనేం నిశ్చేం చేస్తారు. దాన్ని ఓడిపోతానని భయమని చెప్పరాదూ!" రాధ కలిపేసిన ముక్కలవంక కోపంగా చూస్తూ అంది అరవింద.


"సరే అలాగే అనుకో—రేపా రోల్లుండో అన్నయ్య వూరు వెళుతున్నారు అంటేనిగా—అప్పుడు చూసుకుందాం బలాబలాలు. అదుగో అన్నయ్య యిటే వస్తున్నట్లు వుంది. ఏది నీ చేతిలోవి కూడా యిలా తే." రాధ అరవింద చేతిలో ముక్కలు లాక్కుంటుండగా శేఖర్ లోపలికి వచ్చాడు. "ఏమిటి—వదినా మరదళ్ళు ఏరాగాలా" వాళ్ళవైపు పరీక్షగా చూడకుండానే శేఖర్ కోటు విప్పుకుంటూ స్టాండ్ వైపు వెళ్ళిపోయాడు.

"మామూలే వదిన—" నొక్కిపెట్టుకున్న నవ్వుతో అన్నగారితో అని ఓ సారి అరవింద చేతిలోవున్న పేకవంక భయంగా చూసి అక్కడ్నుంచి వెళ్ళిపోయింది రాధ. మంచి ఆట మధ్యలో ఆగిపోయినందుకు కోపగించుకుంటున్న అరవింద మాట్లాడకుండా రోటూ చూడకుండా చేతిలో పేక ముక్కల్ని బల్లమీద ఠంగా పేర్చ సాగింది.

"పాకలి బట్టలు తీశావా? రేపు సాయంత్రం కారు. నెల్లూరు వెళ్ళిపోవాలి. బట్టలు తేవాలి కొంచెం ఖబుర్లు వంటే తెప్పించు. అక్కడ పది రోజులు. యెలాగో—" కుర్చీలో కూర్చుని బూటు విప్పుకుంటూ అన్న శేఖర్ తనవైపు వీపు పెట్టి కూర్చున్న అరవింద ఏం చెప్తోందో చూడలేదు.

"ఇదివరకు 10 రోజులకోసారి వెళుతూ వున్నా రాధని వంటేసికాడు - యిప్పుడు ఆఫీసులో పని నిమిత్తం ఆలస్యమైతే ఆ రోజ్జూ పెంచుకు పోతోంది అన్పిస్తోంది. ఏం చేస్తున్నా రండి అక్కడ - మాటకూడా మాట్లాడకుండా - వూహాలోకంలో

# మనసులో మాట



విహరిస్తున్నారా?" విప్పిన బూటుని కాలిం పక్కకు నెట్టి పాంట్ జేబులో చేయి పెట్టుకుని అరవిందకి దగ్గరగా వస్తూ అన్నాడు శేఖర్.

"నీకు తెలియదు బాబూ - అన్నయ్యగారూ సంప్రదాయం—" చాలకాలం గింగురుమంటోంది అరవింద చెవుల్లో - ఇందులో ఇం పేటందుకేముంది—కాలక్షేపానికి ఆడుకునే ఆటే - పెళ్ళిలో కూడా అంతే - పెళ్ళికొడుకు అందరితో పాటు పరాచికాలాడి సిగరెట్ కాల్చలేదు. పేకాడలేదు. "ఏమిటే అరవిందా—మీ ఆయనకు పుట్టింది ఈ కాలంలో అయినా జీవిస్తోంది పురాణయుగంలోలా వుంది." మైత్రేయి తన భుజం మీద గిల్లుతూ హేళనగా నవ్వుతూ అన్న మాటలు జ్ఞాపకం వచ్చాయి అరవిందకి.

"ఏమిటీ ఏం చేస్తున్నావు?" తనకు అతి దగ్గరగా నిలబడ్డ శేఖర్ గొంతు వినిపించినా అరవింద వెనక్కి తిరగలేదు. తన భుజాల మీద చేతులాన్చి, లేక ఒక భుజం మీద చేయి వేసి మరో చేత్తో తన గడ్డం పట్టుకుని తనవైపుగా తిప్పుకుంటాడేమో అని ఆశిస్తున్న అరవింద మనసు శేఖర్ కాలాత్తుగా, దూరంగా వెళ్ళిపోవటంతో చివుక్కుమంది. తల తిప్పి భుజం మీదుగా ఓరగా అతనివైపు చూసింది. శేఖర్ ఏమీ మాట్లాడలేదు. కిటికీ దగ్గరగా నిలబడ్డాడు. 'నిన్న దరిద్రపు పేక ముట్టుకోవద్దని యెన్నిసార్లు చెప్పాలి.' కిటికీ చెక్క మీద చేయి వేసి అరవిందవైపు చూస్తూ అన్నాడు శేఖర్. అంతలో అంత సీరియస్‌గా మారిపోవాల్సిన ప్రమాదం ఏం వచ్చిందో అరవిందకు అర్థం కాలేదు. అయినా ఏమైనా, ఏది అయినప్పటికీ ఒకసారి తెలుసుకునివుంటే మంచిదికదా—ఏదో అనబోయిన అరవింద శేఖర్ మాట్లాడటంతో ఆగిపోయింది. "ఎన్నోసార్లు స్నేహలతతో ఆడొద్దని చెప్పాను. వద్దన్న పనులు చేసితీరాలని నీ కేమయినా నియమం వున్నదా?" అదేమిటి—ఉక్రోశం మాట్లాడిన మనిషేనా? ఏమిటీ కోపం - చిన్న పిల్లల్ని దండిస్తున్నట్టుగా - అరవిందకు కోపం వచ్చింది "ఇందులో తప్పేముంది - అయినా." మనసులో వున్నదంతా చెప్పాలని ప్రయత్నిస్తున్న అరవింద "కాఫీ-వెళ్ళి కాఫీ తీసుకురా - మళ్ళీ నేను వెళ్ళాలి -" కసిరినట్టుగా అని శేఖర్ టై విప్పుకుంటూ డ్రెస్సింగ్ టేబిల్ దగ్గరకు వెళ్ళటంతో చేసేది లేక చేతులో పేక పక్క మీద పడేసి వంటయింటివైపు వెళ్ళిపోయింది.

పెళ్ళయిన ఈ ఆర్నెల్ల నుంచి శేఖర్ని పరిశీలిస్తూనే వుంది. కొన్ని కొన్ని విషయాల్లో అతి ఎంత విశాలహృదయుడో కొన్ని కొన్నింటిలో అంత సంకుచితత్వం కల మనిషిలా వున్నాడు. కొన్నటికి కొన్ని అంతే - తెలియనట్టు తెలుసుకోవాలని ఏమీ తోచక అలా సుశీలతో పాటు కూర్చుంటే ఆ కాస్తంత చిరాకుపడ్డాడు. చిరాకు పడటమేమిటి కుర్రంగా చెప్పే - సుశీలతో తను స్నేహం చేయటం యిష్టం లేదని—అలా కాలం గడిపేది—ఏదో కాస్తంత చెప్పినట్లు - ఇదేం ఖర్మ - శేఖర్‌తో తన పెళ్ళి స్థిరపడ్డొందని తెలిసినప్పుడు తనెంత సంతోషపడింది. చదువుకున్నవాడేగాక సంస్కారం గలవాడు - హైదరాబాద్‌లో మంచి వుద్యోగంలో వున్నాడు. అదృష్టం యింతకన్నా తన్ని వరిస్తోందేమిటి అని తను

ఆశ్చర్యపోలేదూ! పానీ తన కిష్టంలేకపో తప్పు-యితర్లు అడుక్కుంటే రేమైంది! చెప్పేటి ఆడటంలేదుగా. దుర్వ్యసనం అనుకోవటానికి-అయినా అసలు అడిగి చూడాలి. కాఫీకప్పుతో తిరిగి వస్తున్న అరవింద గదిలో తను అంతకు ముందు తాగుతున్న టేబిల్ దగ్గర నిలబడి శేఖరం చేస్తున్న పనిని చూచి కొయ్యబారిపోయింది. మరుక్షణంలో మొహం కందగడ్డలా తయారైంది. ఒక్క గెంతులో





మిచెల్స్
కిసాన్ పానీయాలు*
ఆరంజి స్క్వాష్ - లెమన్ స్క్వాష్ - లెమన్ బార్లీ.
ఆరంజి బార్లీ - మామిడి స్క్వాష్ - గ్రేప్ ఫ్రూట్
స్క్వాష్ - లైంజ్యూస్ కార్డియల్ మొదలైనవి.

[illegible]

కిసాన్ ప్రాడక్ట్సు లిమిటెడ్, బెంగుళూరు.





టేబిల్ దగ్గరకువచ్చి కాఫీకప్పు పెట్టేసి శేఖరం చేతిలో ముక్కలవుతున్న పేకను లాక్కుపోయింది.

"ఇంకోసారి యిలాటివి చేతుల్లో కన్పించిందంటే బాగుండదు. నేను కోరిన పని యీ యింట్లో యింతవరకు జరగలేదు. యిహ జరగదుకూడా. తెలుసా—" తనని అడ్డుకోబోయిన భార్యని తోసేస్తూ చించేసిన ముక్కల్ని దోసిట్లోకి తీసుకుని కిటికీ దగ్గరకువెళ్ళి బైటకు పారబోస్తూ అన్నాడు. అతని కంఠంలో ఆప్యాయతగాని, ఆదరణగాని యేమాత్రం లేవు.

"అవేం చేసాయి; ముక్కల్ని-వాటిని చించారుగాని నా మనసులోవున్న కోరిక నెలా చించుతారు?" రోషంగా అంది అరవింద.

"నాన్సెన్స్! నువ్వు దిగువుకున్న దానివని తెలియగలదానివని తెలుసులే. మాటిమాటికి గుర్తు చేసుకోలేను. యిప్పుడే చెబుతున్నాను. ఇంకోసారి అది నాకంటికి కన్పిస్తే చాలదూరం పోతుంది. నా సంగతి నీకు తెలియదు. ఛ- పాడుగోల. యింటికి రాగానే ఓ మాటాలేదు మంచిలేదు-వుంటేదే పదినిమిషాలు — "కోపంతో విసుగ్గా అక్కడ్నుంచి వెళ్ళిపోయాడు శేఖరం. యెందుకింత విసుగు యిప్పుడే చూపిస్తున్నారని. పైగా పేక చించేసి — యింకా నోరు మూయాల్సిందట. నాన్సెన్సట. 22 ఏళ్లలో యెవరిచేత అనిపించుకోలేదామాట- అరవింద కళ్లల్లో నీళ్లు తిరిగాయి. నిజంగా చూస్తే అసలు తనెందుకు మొయ్యాలి? పేకాట తనకిష్టం. ఖాళీగా వున్నప్పుడు అది ముందేసుకు కూర్చోవటం తన హాబీ. తన కిష్టంలేదని అన్నీ మానెయ్యాలని యెక్కడుంది. యెంత స్వార్థం. యిదిగాకపోతే నీకే తెలుపు సంస్కారం. యేమిటా విదిలించుకోవటం—తిట్టేస్తున్నా అతని జీతానికి పని చేస్తున్న నౌకరా? కోపంతో మరోసారి మొహం యెఱ్ఱబడింది అరవిందకి.

పేకాటంటే తన కెందుకింత అసహ్యమో. చూపుమాత్రంతోనే తన మనస్సంతా యెలా చికాకుతో వ్యథతో గిలగిలలాడుతుందో భార్యకు యెన్నిసార్లో వివరంగా చెప్పాలనుకున్నాడు శేఖర్. వెంట తీసుకువెళ్లవలసిన కాగితాలు చాలంగా గబగబా చూసిన - చదువుకుందుకు గదిలోకి వచ్చేసాడు. ఈరోజు రాత్రి భోజనాలదగ్గర కూడా అరవింద కన్పించలేదు. వాడు ఒక్కర్తే తనతో కూర్చుంది. అరవింద యేది అని తను అడగలేదు. కారణం తెలుసుగాబట్టి రాత్రే అంది వడిన స్థానం చెప్పిందని అలవ్యం అవుతుందికోటి మనం తిట్టామని - వరేనని తనూ కానిచ్చేసాడు. అరవిందకు కోపం వచ్చివుంటుంది. తనకు తెలుసు - రోజులా తనకళ్లలోకి చూసి యిలాంటి నవ్వగు. అసలు తను వచ్చినట్లే చూడదు, నటించినట్లు

యీ కిటికీదగ్గరో నిలబడి పైపు తనవైపు నెటి రెటో చూస్తున్నట్టు నిలబడొంది. కొంచెం సేపు తమర్పణ చెప్పకోవాలి. తనని స్థితి చేసుకో వాలసి తనెంత తొందరపడ్డాడో గర్వించి నవ్వించి కరిగించాలి. మెల్లిమెల్లి యెక్కుతున్న శేఖరం నవ్వుకున్నాడు. కోపం వచ్చినప్పుడు పెదవులు బిగబట్టి యెటో చూస్తున్నట్టున్న అరవింద చాల బాగుంటుంది - మొదలు యెలా చెప్పాలో - అసలు తన వుద్దేశం యేమిటో అన్నీ మరోసారి గుర్తుకు తెచ్చుకుంటూ గదిలోపల అడుగు పెట్టిన శేఖరం కొంతసేపు నిలబడిపోయాడు. గదిలో యే శబ్దమూ అక్కడుంది. కాని శాంతి లేదు. శేఖరం చేతికున్న వాచీ చూసుకున్నాడు. టైమ్ 10-30 దాటుతోంది. అరవింద యింకా యెందుకు రాలేదు. కోపం చాల బాగానే వచ్చినట్టుంది. రాధ దగ్గర యిందాక మాటలు విన్పించాయి అక్కడే కూర్చొని వుంటుంది. ఛ ఛ. యేం మనిషి - మళ్ళీ తను తెలవారుఝామున లేచి వెళ్ళిపోవాలి కిటికీదగ్గరగా వున్న వాలుకుర్చీలో పడుకుంటూ అనుకున్నాడు. అయినా తను యేమన్నాడని - అప్పుడే ఆఫీసునుంచి రావడం వినాకు చిరాకులో వున్నాడని కొంచెం అ మాత్రంగూడా అర్థం చేసుకోలేదా - యీ మాత్రం దానికే హాస్పిటల్ కి పోతే - తన పలుకు పిలిచేవాడు. తెలుస్తుంది బాగా - రాక పోతే రాకపోయింది. గర్వమనుకుంటుంది. చాలు కనీ జాలుండి వెళ్ళేపిల "పిల్ల ల్యాకి వదినకి అంతగా పనిబడి అమ్మా' అని చిన్నతో చెబుతుంది కోలు - చెప్పనీ - రాధమా అలా వుంచి నా గురు యేమనుకుంటారు. యింటికి వచ్చిన కోలో ఛ అని చెప్పా లనుకున్నాను యీ .... .త పాడు చేసింది. ఒక వేళ రాకపోతే తను అసలే పిలవకూడదు. పిలుస్తే మరీ అలుసు - నాకోసం పిల్చావని అనుకుంటుంది. కళ్ళ మీద చేతు లుంచుకుంటూ అనుకున్నాడు శేఖర్. కిటికీలోంచి వచ్చే సన్నటి పిల్లగాలి అలిసిన అతని శరీరాన్ని మృదువుగా హాయిగా తాకసాగింది. కళ్ళు మూసుకుని అలోచనలో పడ్డాడు శేఖరం.

"అబ్బ! యింకా నిద్రవస్తోంది బాబూ!" 11 గంటలు చూపిస్తున్న గడియారంవంక చూస్తూ ఆవలిస్తూ అంది రాధ. అరవింద యింకా తనదగ్గరే కూర్చొని పుస్తకాలు తిరగ వేయటం రాధ వాతావరణాన్ని అర్థం చేసుకోవటానికి తోడ్పడింది. తను నిద్ర పోతే గాని బహుశా వెళ్ళదేమో అనుకున్న రాధ ముందుగానే తలుపులు సరిచేసుకుంటూ "అన్నయ్య మళ్ళీ యెప్పుడు వస్తాడో - మళ్ళీ నేను వెళ్ళిపోవాలి బాబూ! అమ్మ దగ్గిర నుంచి వుత్తరం రావాలి. మళ్ళీ కాలేజి తెరుస్తారు. యేం చదువులో పాడు. నా తిరిగి నిద్ర ముంచుకొస్తూ అంది. ఊ, ఆ అని అర

వింద తదేకంగా పుస్తకంలోకి చూస్తోంది. వారపత్రికలో మెడకి వేసిన బొమ్మ. చాల బాగుంది - అందంగా వున్న ఆ అమ్మాయి నిలువు టద్దం ముందు నిలబడి నెత్తో బొట్టు దిద్దుకుని పెట్టుకోబోతూ ఆగిపోయినట్టుగా వుండి కుడిభుజం మీద నుంచి చక్కటి చిరునవ్వుతో దూరంగా పడకుర్చీలో కూర్చొన్న యువకుడివంక చూస్తోంది. బహుశా అతను భర్త అయివుంటాడు లేక పోతే అమ్మాయి కళ్ళలో ఆ భావాలు, ఆ ఆనందం వుండకపోవచ్చు కుర్చీలో కూర్చొన్న అబ్బాయి మటుకు అలా ముఖాని కి పేపరడ్డం పెట్టుకుని అలాగే కూర్చుండి పోయాడు. వచ్చినా పేపరు తియ్యటంలేదు. హాఠాత్తుగా చూసినప్పుడు, చూసిన రెండు నిముషాల వరకూ ఆ బొమ్మ చాల బాగుంది. కాని అరగంటనుంచి అదే బొమ్మని చూస్తున్న అరవిందకి మటుకు విసుగొస్తోంది పుస్తకంలోకల్లా అందమైన బొమ్మ. కాసేపు అతను పేపరు మడిచేసి ఆ అమ్మాయివంక చూసి నవ్వినట్టుగా వూహించుకుంది అరవింద. మరోసారి అతనెందుకు పేపరడ్డు తీయకపోతే ఆ అమ్మాయి చిరునవ్వు మానేసి పెదవులు బిగించి కనుబొమలు ముడిచి కోపంగా చూసినట్టు, గిరుక్కున తిరిగి దగ్గరగా వచ్చి ఆ పేపరు లాగేసినట్టు వూహించుకుంది. విసుగొస్తోంది. పత్రికని పక్కన పడేస్తూ అనుకుంది అరవింద రాధ నిజంగా నిద్రపోయినట్టే వుంది. గోడవైపు తిరిగి పడుకుంది. ఇంకా రెండు సంవత్స రాలు పోతే రాధ యిప్పుడున్న దానికి రెట్టింపు లావు అవచ్చు. రాధ కెలాంటి భర్త వస్తాడో - శేఖరం యింకా కాగితాలు చూసుకుంటున్నాడా లేక వచ్చి పడుకున్నాడా? 11-30 కూడ అవుతోంది పిలవకూడదూ! కానీ పిలవకపోతే — యేం ఫరవాలేదు. అహంకారం అతనికి యెంత వుంటే నా కేమిటి వుంది. కాని నిజంగా తనకు పెకోట యిష్టం లేదనుకో - అది నెమ్మదిగా చెప్పకూడదూ - చించి పారేసి - పైగా సౌర్యయాల్యలట - అరవింద బుగ్గలు మరోసారి భగ్గుమన్నాయి. అసలు తను వెళ్ళనే వెళ్ళదు. పిలవకుండా వెళ్తే యింకా యెంత హేళన చేస్తాడో. తన ఆత్మాభి మానం అంతకంటే నిలుపుకోటిలేదు. నిజంగా తనంటే యిష్టం వుంటే - పిలుస్తాడు. తను వెళ్ళదు - వెళ్ళదు - పట్టుదల తన కెలాటిదో యెరుగుట వాళ్ళకి కూడ అలాటిదని తను ఋజువు చెయ్యాలి. ఒట్టు తీసేసి రాధ పక్కన పడుకుంటూ అనుకుంది అరవింద.

యీడుకంటలకి అలారం గణగణ మోగటంతో వాలుకుర్చీలో పడుకున్న శేఖరం వులిక్కిపడి లేచాడు. కొంతసేపు అతనలా యెందుకున్నాడో అర్థం గాలేదు. కిటికీలోంచి యింకా చల్లటిగాలి వస్తూ వేస్తుంది.


వందితుడ డి. గోపాలాచార్యులవారి
అరుణా
స్త్రీల టానిక్
ఆయుర్వేదాశ్రమం (ప్రైవేట్) లిమిటెడ్
మద్రాసు-17

తరచుగా మూత్రవిసర్జన

తరచుగా మూత్రము వెలువడుట మిక్కిలి ప్రమాదకరమైనచిహ్నము. శరీరాన్ని గుల్లచేయ గలిగే మేహ మూత్ర వ్యాధి. తనకు దీని కారణంతో దిక్కి వచ్చే వారిని అనారోగ్యకారణాలు మృత్యువుకు అప్పగిస్తాయి. చేయుము ఎదమదశలో శారీరక మానసికశ్రమ చేసి యిచ్చగించకుండుట, నడుములో నొప్పి చూపు మాంద్యము తొడల్లో నమ్మరి, నరముల బలహీనతతో యీ వ్యాధి బాధచూపును. మై చికిత్సములతో కూడిన వ్యాధికి వెంటనే తగిన చికిత్స చేయించకున్నచో అధికదాహం, అతి గొంతు నోరు యెండుట, దురదలు కాళ్ళలో నరముల యెత్తుకుంటుండటం, శరీరమంతా పోట్లు, కీళ్ళ నొప్పులు. కంటిపొరలు, క్షయ గడ్డలు రావ చ్చును. యిట్టి భయంకర బాధాకరమైన వ్యాధుల మిన్నో సంభవింపవచ్చును.

"వీనస్ ధారమ్" మూత్రలు వాడి, అనేక వేల మంది తమబాధల నుండి నివారణపొంది మృత్యు కరాళమునుండి రక్షింపబడిరి "వీనస్ ధారమ్" శాస్త్రీయ పద్ధతులమీద, ప్రాచీన యూనానివైద్య విధానప్రకారం అమూల్య ఓషధుల శాకమూ లముల, ద్రావకాల క్షారముల సారముతో తయా రైనవి. "అమిత దాహం తగ్గి... పలుమారు మూత్రవిసర్జనచేయు అవసరము 2 లేక 3 రోజులలోనే మీకు చాలాభాగము నివారణగును కొద్ది రోజులలోనే మీకు వగాదికిపైగా స్వస్థత చేకూరినట్లనిపించును "వీనస్ ధారమ్" కొద్ది వ్యయముతో సుఖముగా, తేలికగా సేవించ వచ్చును. దీనికి ప్రత్యేకపధ్యము లేదు విరామము తో నుండే అవసరంలేదు రోగులు పుష్టికర మైన ఆహారము తినేందుకై రోగులు యిదివర కటికి తీసుకున్నవరకు ఆహారపదార్థములు తినకొనవచ్చును వివరములు గల ఇంగ్లీషు కర పత్రములు అడిగినచో ఉచితముగా పంపబడును


ధర: 50 మాత్రల సీసా రు. 6-75
ప్యాకింగు పోస్టేజి ఉచితము.
ఆర్డరు పంపుటకు

Venus Research Laboratory (A. P. W)
P. O Box No 587,, Calcutta.

# ★ మనసులో మాట

శేఖరం పక్కకు తిరిగి చూశాడు. పక్క ఖాళీగానే వుంది. అరవిందవచ్చి వెళ్ళిపోయిన చిహ్నాలుకూడా ఆ పక్కమీద ఏం కన్పించలేదు. రాత్రేలేగు- యిప్పుడు వెళ్లి పోవాలి తను. రాధ పక్కన పడుకుని హాయిగా నిద్రపోతూ వుండచ్చు- రేపాటి ముగిసి అనుకోవాలి శేఖర్ లేచి చేతికున్న గడియారాన్ని, తీసి టేబిల్ మీద పెట్టాలనుకున్నాడు

తను వెళ్లానని తెలిసిన కింఘు అప్పుడే అంతకుముందే లేచి అప్పుడే స్నానానికి నీళ్లు కాచాడు. రాజయ్య సామానంతా





PSTP. 1-X52 TL
హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్ వారిచే భారతదేశంలో తయారు చేయబడినది

జేబులో పడేసుకున్నాడు. అరవింద లేచిన అలికిడి లేదు. రాత్రంతా దీపం లేదు నాకు ఙ్గ వగాం అనుకున్న శేఖర్ కంభు నిపత్రి వానికి నీకు సదుంచేశాను అని టూత్ పేస్ట్ తీసుకుని బాత్ రూమ్ వైపు వెళ్ళిపోయాడు.

రాత్రంతా నిద్రపట్టని అరవింద కంభు రాజయ్య యేదో సరిగ్గా మడత పెట్టటం లేదని వేస్తున్న కేకలకి లేచింది. నిద్ర సరిగ్గా పట్టకపోవటంవల్ల కళ్ళు మండుతున్నాయి తల అనవసరంగా బాధపడ్తోంది — అతను హాయిగా నిద్రపోయి లేచి మామూలుగా నిశ్చింతగా క్యాంప్‌కు వెళ్ళిపోతున్నాడు అవును మరి — మొదట్నుంచీ అలా నౌకర్లతో అలవాటయిపోయింది. తల్లి చిన్నప్పుడే పోయింది. తండ్రిపోయి కూడా నాలుగైదు సంవత్సరాలయింది. అతని జీవితం అలా నౌకర్లకి బాగా అలవాటయిపోయింది. తనమీద ఆప్యాయత చూపించలేదని తను అభిమానపడటం కూడా అనవసరం. తనిప్పుడు లేచి చేసేకూడా యేం లేదు. అదుగో కంభు కేక వినిపిస్తోంది — కాఫీ కావాలా పాలు తీసుకురానా అని — తను అదృష్టవంతురాలు అని మురిసిపోవటం యెంత హాస్యాస్పదం. తగిలిపోయింది పేకముక్కలు కాదు నాకు అనుకుంది అరవింద.

"అబ్బ! యెంత నిశ్చింత — కనీసం యీ కోపానికి — కోపానికైనా లేవద్దూ — అంత మొద్దునిద్ర పోతాడంటే నిజంగా ఆశ్చర్యంగానే వుంది. పోనీ కనీసం కన్పించటానికి లేమయింది. అయినా తనేం చెయ్యాలి — పనియం - యింకా అందరిలా అయితే బాగా వుండేది. అసలు తను యేమన్నాడని — ఆమాత్రం వినుకున్నే అధికారం కూడా లేదన్నమాట — ఈ కాలం ఆడపిల్లల మనస్తత్వాలే అంతేమో! అంటూ కొందరున్నారు, పిన్ని బాబాయి బొంబాయిలో మళ్ళో మంచిసంబంధం చూస్తామని వుత్తరాల మీద వుత్తరాలు రాస్తున్నా వినిపించుకోకుండా తను కావాలని అరవిందని చేసుకున్నాడు పిన్ని దృష్టిలో గొప్పతనం అంటే నాలుగు కాల డిగ్రీలుండటం, నవ్వు అంటే అనేక కాలుగ అలంకరించు కోవటం తెలిసివుండటం — తనకెంత అవసరమో! యిదాలా పంగా చూసిన అరవింద తన్ను ఆకర్షించటం, అది పెళ్ళిగా వెళ్ళటం అంతా చిత్రంగా అన్పిస్తుంది. కనీసం ఆ కృతజ్ఞత యైనా లేదు ఆమెకి — యేమిటో అనుకున్నాడు. తను వెనకైతే అవహ్యించు కుండా అవి అరవిందలో కూడా వున్నాయి వుంది. పోని అలాగే నిద్రపోనీ — యీ పదిరోజులూ యింకా నిద్రపోవచ్చు. టిక్ లేసుకుని ప్రయాణానికి సిద్ధం అయి కాఫీ తాగుతూ అనుకున్నాడు శేఖర్.

"నన్ను కౌగిలోతే కనీసం రథనా పిలవకూడదూ — యెంత అహంకారం — తననెంత పారవాటు అర్థంచేసుకుంది అతనికి తనవసరం లేదు. అతని యీ అర్కెల నుంచి కొంచెం కొంచెం తెలుసున్నా కావాలని తన్ని తను కావాలని మోసంచేసుకుంది బాగా అయింది కావాల్సిందే 'చీ' లో కిటికీ దగ్గర నిలబడి ఆకాశంవైపు చూస్తూ అనుకుంది అరవింద.

"ఏం-ఛ, చాలా తెలివితక్కువది — ఏగువులున్నాది అనుకున్నాను మరి యింత యిది అనుకోలేదు." బెడ్ మీగ వున్న వాచీని చేతికి పెట్టుకుంటూ అనుకున్నాడు శేఖర్.

"కంభూ! నేను వస్తున్నాను యిల్లు జాగ్రత్త." జీప్‌లో కూర్చుంటూ అన్నాడు శేఖర్ అలవాటుచొప్పున 'ఇదేం ఖర్మ. లక్షణంగా భార్యని పెట్టుకుని" అతని మనసులో యెవరో మాలిగారు.

"అవును కంభు నన్ను విలకకూడదు నీకు లేదు యీ యింట్లో నిను జీప్ వెళ్ళిపోయింది" అరవింద గుండెల్లో యెవరో బలంగా పోటుపొడిచి మరీ చెప్పారు. యెవరో తోయని బాధతో కిటికీ దగ్గర నిలబడలేని అరవింద యినతిలకచ్చి కుర్చీలో కూలబడింది. అదేసమయంలో ఆంగానిద్రాలో వనక్కు జారిగి బడాను శేఖర్ జీప్ డ్రైవ్ చెయ్యటానికి బాగా అలవాటుపడ్డ రాజయ్య చేతులు యాంత్రికంగా నడిపిస్తున్నాయి. తూర్పున యెఱ్ఱగా మొహం చేసుకున్న సూర్యుడు ప్రపంచానికి మొహం చూపించనా వద్దా అన్నట్టు అప్పుడప్పుడే పైకి వస్తున్నాడు.

"యేమండి బాబుగారు! రాత్రంతో యెన్నింటి లుదాక కాలక్షేపించాను" 8 గంటకి నిద్దరలేచిన గాథ అరవింద యెప్పుడు లేచిందో తెలియదు యే రాత్రివేళో తనకు నుండి వెళ్ళిపోయి నుకుంటూ అడిగింది. ఇద్దరిమధ్య రాజీ కుదరకపోతే శేఖరం క్యాంప్‌కు యెలా వెళ్తాడు.

ఆ గరం స్నానం అది కానిచ్చుకుని యీవిడలా బుద్ధిమంతురాలా పుస్తకం తిరగేస్తుంటూ యెంతో హుషారుగా వుంటుంది.

"యేమండీ మాట్లాడరా?"

"యేం మాట్లాడాలి?"

"రాత్రి కోసం యెన్ని గంటల వరకూ కాలా కావలసిందని"

"రాత్రంతే" చదువుతున్న పుస్తకం పేజీలు తిప్పి యేదో ముఖ్య విషయం చూస్తున్నట్లుగా అంది అరవింద.

## "శార్వరి" సంవత్సర ఫలం!

కుజ గ్రహస్థితిని బట్టిచూస్తే, జేకి నాయకుల ఉపన్యాసములలో "వాయుపదార్థం" నూటికి 90 వంతులు ప్రవేశపెట్టబడటం వలన, ఈ సంవత్సరం, కాలంలో గాలి తుఫానులు తరుచు వచ్చే భయం కనిపిస్తోంది.

పట్టణములలో, మనుష్యుల సంఖ్య కంటె దోమలసంఖ్య రెట్టింపు పెరుగుటవలన, కౌన్సిలు, శాసనసభలలో ప్రాతినిధ్యమునకై తీవ్రమైన ఆందోళన,— హెల్తు డిపార్టుమెంటు వారి ముద్దతుతో — చేసేటందుకు చాలా అవకాశాలు కనుపిస్తున్నాయి.

ఈ సంవత్సరం పల్లెటూళ్ళలో, తగినంత మంచినీటి సరఫరా ఉండక పోవటంవల్ల, డాక్టర్లు, రోగులకు యింజక్షను యివ్వటంలో, నీళ్ళబదులు, మందుకే నాటవలసిన యిబ్బందిలోకి వచ్చే సూచనలు కనుపిస్తున్నాయి.

రాకలివాళ్ళు, అనుకున్న టైముకి, ఒకటి రెండు రైళ్లు అటూ ఇటూ గా బయలు యిగ్గొవా, టైము మీద, వసూలుచేసిన టికెట్లను తిరిగి వారికే యిచ్చే అవకాశాలు, స్పష్టంగా కనుపిస్తున్నాయి.

ఈ సంవత్సరం విద్యార్థులు, విజ్ఞానం సంపాదించటంలో ప్రయత్నం తగ్గిస్తూ, మార్కులను సంపాదించే విధానాలను అన్వేషించటంలో మాత్రం ఎక్కువ తీవ్రంగా కృషి సలుపుతారు.

విద్యార్థులు, చైత్ర వైశాఖముల యందు, ఉపాధ్యాయులయెడ భక్తి గౌరవములు ప్రదర్శిస్తారు.

ఈ సంవత్సరం కార్తీకమాసంలో, ఉద్యోగస్థులకు ప్రజలు లంచములు యిచ్చే సూచనలు ఏమీ లేవు.

ఈ సంవత్సరం కాఫీహోటళ్ళనూ, సినిమాలనూ క్షౌరశాలలనూ బహువ్యాపారం జాతీయం చేసినట్లు ప్రభుత్వం జాతీయం చేసేందుకు ఏమీ అవకాశాలు లేవు

గ్రహముల పరస్పర వీక్షణము బట్టి చూస్తే, పరాయివారి కొనుక్కు గోరే వారిసంఖ్య తప్పగా తగ్గించివేయ, ప్రక్కవాని ఆస్తియందు కాంక్షించే వారి సంఖ్య, చాలా రెట్లు పెరిగేటట్లు కనుపిస్తుంది.

ఈ సంవత్సరంతో, ఆర్థిక జయానికి, "అబద్ధానికి" ఉన్న సదవకాశం "సత్యానిక" ఎంతమాత్రమూ కనుపించదు.

నందివాడ చిదంబరం.

# ★ మనసులో మాట ★

"వానీ యెవరూ ముందుకు వచ్చారు ఏకీ-భావం కలిగించడం లేదు. పూర్వం యెవరు చెప్పకున్నారు—" సమ వయస్కురాలయిన రాధకి కలలో అని వచ్చినా యీ పది రోజుల్లో బాగా చనువు యేర్పడిపోయింది. అరవింద కూడా మగో సమ లాగా అయితే అనందించేది—కాని రాధ తను మొన్న పోవాలని దృఢ నిశ్చయం చేసుకుని కూర్చున్న దానికి గుర్తు తోంది.

"యెవరికీ యెవరూ చెప్పకోలేదు. అసలు మాట్లాడుకోనే లేదు సరేనా?" చూస్తున్న పుస్తకాన్ని కుర్చీలో గిరాటుకొట్టి లేచి పోయింది అరవింద.

"నువ్వే లే—అబ్బో! అన్నయ్యకి అమాత్రం సరసం కూడానా?"

నవ్వుతూ ట్రంక్ తీసుకుని బాత్ రూం వైపు వెళ్ళిపోయింది రాధ. [illegible] పోతున్న అరవింద ఆగి కొంటెంగా వెనక్కి తిరిగి చూడటం రాధ చూడలేదు.

* * *

మూడు రోజులు గడిచి పోయినాయి. మనసులో మంటలు మండుతున్నా, రెండు రోజులుండిపోయే రాధముందు బైటపడటం యిష్టంలేని అరవింద పైకి నవ్వుతూనే వుండి పోయింది. నాలుగో రోజు సాయంత్రం రాధ తల్లి దగ్గరనుంచి వుత్తరం వచ్చింది అందులో తను [illegible] లేదని డాక్టర్లు టైఫాయిడ్ అవుతుందేమో అంటున్నారని రాధని వెంటనే బయలుదేరి రావలసిందిగా కోరుతూ యేమీ అనుకోవద్దని అరవిందకు చెప్పమని వీలయితే సెలవు పెట్టి ఓ పది రోజులు శేఖర్ని అరవిందని వెంటబెట్టుకుని తీసుకురమ్మని కోరుతూ వ్రాసింది తల్లి. చెప్పడూ అనారోగ్యం రీత్యా [illegible] తొందరపాటే కంగారు తెలుసుకున్న రాధ తిరుగు ప్రయాణం అయింది.

రాధ వెళ్ళిపోయింది. స్టేషన్నుంచి అరవింద ఒంటరిగా దిగులుగా తిరిగివచ్చింది. ట్రెయిన్ కదలిపోతుండగా రాధ అరవింద చేతుల్ని తన చేతుల్లోకి తీసుకుంటూ అన్నయ్య రాగానే తప్పకుండా యిద్దరూ ఓ పది రోజులు సెలవు పెట్టి రావాలని బొంబాయిలో చూపెట్ట వలసినవి చాల వున్నాయని తప్పకుండా వచ్చి తీరాలని మాట వేయించుకుంది. ఈ నిమిషంలో అంతటి సరదాలు కూడానా—తిరిగి [illegible] అనుకుంది అరవింద. ధర్మ ఆఫీసరు—నెలకి 20 రోజులు క్యాంప్ లోనే వుంటారు. యిష్టమైతే తనుకూడా ఆయనతో యెక్కడికి వెళ్తే అక్కడకు వెళ్ళవచ్చు అనుకుని మురిసిపోయింది అరవింద. దేశాలు చూడాలంటే తనకెంతో యిష్టం. చేతులో వుండి కూడా అనుభవించలేక పోతోంది తనకి రెక్కలుంటే ఉదయమే యే నాగార్జునసాగర్ లాంటి డాం ప్రాంతాల్లోనో ఓ కారు చేసి మధ్యాహ్నానికి అరకు లోయల్లో వున్న కరకురాళ్ళ మధ్య విశ్రాంతి తీసుకుని సాయంత్రానికి అజంతా యెల్లోరా చూసుకుని రాత్రికి వెన్నెల్లో నవ్వుతున్న తాజమహల్ సౌందర్యాన్ని అనుభవించి పడుకోవటానికి హిమాలయాలకి ఎగిరిపోదూ! అప్పుడు [illegible] లేదా. శేఖర్ యీ [illegible] లో [illegible] వుంది. అసలు [illegible]. తనకు తెలియనే తెలియదు, యెవరన్నా వింటే నవ్వుతారు. అతిశయోక్తి అనుకుంటారు కూడాను. యిప్పుడింటి కెళ్ళి యేం చెయ్యాలి. యేమీ లేదు. వంచిపెట్టిన అన్నం తిని కళ్ళు మూసుకుని పడుకోవటం. అప్పటి యెంత నిద్రా


ఎటువంటి ప్రదేశానికైనా

చమత్కారంగా పెయింటు వేయుటకు

షాలిమార్ సూపర్‌లాక్

సింథెటిక్ ఎనామెల్




- త్వరగా ఆరి, గట్టిగా పట్టివుండే మంచి నిగారింపుగల సింథెటిక్ ఎనామెల్
- లోపల, బయట వాడుటకు
- బ్రష్‌తోను, స్ప్రేతోను ఏ వస్తువునైనా వేయవచ్చును.
- ఒక దానితో ఒకటి కలుపుటకు వీలైన 38 రంగులున్నాయి.

SHALIMAR PAINT

JWTSPW 540 TEL

SHALIMAR PAINT, COLOUR & VARNISH CO., PRIVATE LTD.

Calcutta - Bombay - Madras - New Delhi - Kanpur

కంగా అనిపిస్తోంది జీవితం. తను కోరుకున్న జీవితం యేమిటి. యిప్పుడనుభవిస్తోంది యేమిటి. ఇంత పెద్ద ఆఫీసరు భార్యనవుతానని కలలో కూడా అనుకోలేదు. అప్పుడను. ఆఫీసరు భార్యగా అన్ని కోర్కెలు చంపుకుని పంజరంలో పక్షిలా వుండాలని కూడా అనుకోలేదు. శేఖరం బహుశా ఇలాంటివాడని తెలిసేమా ప్రేమించినా తనీ పెళ్ళికి వచ్చినా ఒప్పుకునేది కాదు. హోదా, డబ్బు, గౌరవం యివి తప్ప అతనికి తెలిసింది యింకోటి లేదేమో. శేఖరం యేం చేస్తుంటాడిప్పుడు. ఫారెస్ట్ రెస్ట్ హౌస్ లో కూర్చుని కాగితాలు చూసుకుంటూనో లేక యే టీక్ ప్లాంటేషన్ అయినా చెక్ చేస్తున్నాడో, అది కాదు యిలా యిక్కడే వుండవలసింది ఈ విషయంగా కాదు, ఆమూలాల మీదలా అజాగ్రత్తగా నిర్లక్ష్యంగా వుండకూడదని అధికారయుతంగా చలవాలిపోతో వుంటాడు. ఫీల్డ్ లో తాను గాటి అతని నిగ్రహం గబగబా అంగలు వేస్తుంటూ చకచకా నడుస్తుంటే పక్కవాళ్ళు వరుసతప్పక నడుస్తూ లేక వస్తే అవస్థ పాలయ్యి రొప్పించి చెప్పండి నివాళి ఇహా అనుసరి అ. తే. కాగితాలు, ఇన్స్పెక్షన్లు. టూర్లు, ఆఫీసు వాటిని మించి మరో పనికి అతని జీవితంలో భాగం లేదు. ఇక్కడికే అవి చాలీచాలని ఆడకొంపలలో వున్నట్లు యిరుకు యిరకన్నాన్ని వున్నట్టు వుంటాయి. యే వృత్తు చూసినా యీ ఆర్డర్లలో యే పుస్తకం చదువుతోందో. లేక కాగితాలు చూసుకుంటూనో తప్ప శేఖర్ తనకి పటిగా యెప్పుడూ కనిపించలేదు. పెళ్ళయిన అర్హ్మాల్కే ఆఫీసర్ పెళ్ళాడటంలో గల బుద్ధి తక్కువతనం గుర్తించిన అరవింద కొంపలు వేసుకుంది. దీనితో సమేతా ఆడవాళ్ళందరూ కానాలని గోలచేసేది. అనిక్కడ యిలా మూలం తోచకుండా పడవుకొంటూంది, అక్కడ శేఖరం, ఆఫీసు నిర్వాహం. కనీసం చెప్పకుండా వచ్చేశానన్నా బాధగా వుండిపోయింది. కొంత నిర్లక్ష్యం, అరవిందకి ఒక్కంత ముల్లు గుచ్చుకున్నట్టనిపించింది. ఇంకా కారం తోటాలు యెలా భరించడం యిలాగే పోని తను యీ వారం గోలాగా వెళ్ళాని కోకి అల్లా చెయ్యాలి వుంటాకి ఒకసారి తద్దన్న మాటని మాటుకుంటే మంచి పస్తనుకున్నది. అయితే తనకేమిటి భయంకి కవిషం వ్రాసుకున్నా నవిస్తూ చెప్పలేని సిగ్గనుకొని అతనేం చేస్తాడో చూస్తేనది. ఒకవేళ యేదయినా అవసరంగా ప్రతి నెల ఉమ్మరంద్రతో అంతా చెప్పేసి చేసినా కొంప చేయలేనని అదివ్యంగా చెప్పేసినది. అప్పుడుకి, యిలాగున్నం తోచకుండా బాధ పడేకంటే అనుకుంది. మంచి మొత్తం కాలాంత నిర్ణయించాలని కోరుకున్నారని చెప్పేసింది, ఆ తర్వాత చూసుకున్నాం.

(ఇంకా వుంది)






రమీ హాస్యనాటకం — ప్రతి శుక్రవారం రేడియో సిలోన్ 25—41.73 మీటర్లు మీద రాత్రి 8-30 నుండి 8-45 గంటలవరకు వినండి.

PAKCO పాక్కో స్లో-స్పీడ్, కోల్డ్ స్టార్టింగ్, హెవీ ఆయిల్ ఇంజనులు

—: ప్రత్యేక లక్షణములు :—

* పనిచేయ ప్రారంభించుట తేలిక
* తక్కువ ఇంధన ఖర్చు
* క్రమమైన నడక
* దిట్టమైన నిర్మాణం
* ఎక్కువ మన్నిక
* అనువుగా పనిచేయుట



* వాక్కుం ఫ్యాక్టరీ, ఇంజన్ల పరికరములు

మద్రాసు ఆంధ్ర, కర్ణాటక, కేరళ రాష్ట్రములకు ఏజెంట్లు.

Grams: 'LAMP' K. S. SHIVJI & CO. (Estd. 1900)

Phone: 2917 పోస్టు బాక్సు No. 8, 178-79 బ్రాడ్వే, మద్రాసు-1

# మనసులో మాట

యద్దనపూడి సులోచనారాణి

(గతసంచిక తరువాయి)

ఇంత పెద్ద యింట్లో ఒక్కతే! ఉదయం ఆరుగంటల బస్సుకి వెళ్ళిపోవటానికి నిశ్చయం చేసుకున్న అరవింద లేచి బట్టలు సర్దుకోవటానికి తనగదిలోకి వెళ్ళిపోయింది.

శేఖర్ తన్ని నిర్లక్ష్యం చేస్తున్నాడని బాధపడి అరవింద తండ్రిదగ్గరకు వెళ్ళిపోవటానికి నిశ్చయించుకున్న సమయానికే శేఖర్ ఒంట్లో బాగాలేదని క్యాంప్‌ని కాన్సిల్ చేసుకుని వెనక్కి బయలుదేరాడు. రాజయ్య అన్నీ పాక్ చేసి తిరుగుప్రయాణానికి సిద్ధం చేస్తున్నాడు. రెస్ట్‌హౌస్ కిటికీదగ్గర నిలబడ్డ శేఖరం దూరంగా కన్పిస్తున్న కొండలకేసి చూస్తున్నాడు. క్యాంప్‌కి వచ్చాడన్న మాటేగాని మనసు మనసులో లేదు. అరవింద యేంచేస్తూ వుంటుంది యీ పాటికి. రాధతో కాలక్షేపానికి యేదో కబుర్లు చెపుతూనో లేక బజారునుంచి మల్లెపూలు తెప్పించి అల్లుకుంటూనో వుంటుంది. తను వెళ్లేసరికి హాల్లో విశ్రాంతిగా కూర్చుని ఆడుకుంటూ నవ్వుకుంటూ వాళ్ళిద్దరూ సంతోషంగా వుండివుంటారు. తనకు తెలుసు తను వెళ్ళగానే అరవింద మొహం యెఱ్ఱబడిపోతుంది. రాధ ఆట ఆపేసి యేదో పని వున్నట్లు అక్కడ్నుంచి వెళ్ళిపోతుంది. చేసినపని తప్పన్న సంగతి తెలుసుకున్న అరవింద తలెత్తకుండా అలాగే కూర్చుండిపోతుంది. తనుకోప్పడ్డానని—ఏడుస్తుంటాదని వూహించుకుంటున్న అరవిందకి ఆశ్చర్యం కలిగేటట్టు తనదగ్గరగా వెళ్ళి భుజాలమీద చేతులువేసి ఆప్యాయంగా తనవైపుకు తిప్పుకుని యెన్నో విషయాలు వివరంగా మృదువుగా చెప్తాడు. ముఖ్యంగా పేకాటని గురించి దానికాలంగా తన తండ్రి తల్లి యెంతబాధపడ్డారో అరవిందకు తను చెప్పాలి. నిత్యం పేకాటలోమునిగిపోయి తిరగేటు. కొట్టుకుంటూ తాగుతూ స్నేహితులదగ్గర కాలం గడిపి వచ్చేనాన్న తల్లిని యెంత క్షోభపెట్టాడో అరవింద కేలా తెలుస్తుంది. చివరికి ఆ క్షోభని అర్థాని భరించలేక అమ్మ నిద్ర మానేసి దిగులుతో కృశించిపోయి తన్ని తను క్రమంగా చంపివేసుకున్న తల్లి సంగతి గుర్తుకు వచ్చేసరికి శేఖర్ కళ్ళు నీళ్ళతో నిండిపోయాయి. నాన్నగూడ మొదట్లో సరదాకి ఆడేవాడు. అప్పుడప్పుడు రాత్రిపూట అమ్మగూడ ఆడేది. కాని కాలక్షేపానికి అలవాటుచేసుకున్న ఆట వ్యసనంక్రింద మారి చివరికి అమ్మని బలిగొంది. అరవింద అంత దూరం వెళ్తుందని గాదు తన వుద్దేశ్యం. ఆ పాడుపేకని చూస్తే అంతా తనకు జ్ఞాపకంవస్తుంది. మనస్సంతా యేదో దిగులుగా, వ్యధగా అనిపిస్తుంది. అదంతా తను అరవిందకు ఆ రోజు రాత్రే చెప్పాలనుకున్నాడు. కాని అరవింద రాలేదు. పోనీ తనే ముందు పిల్చినా బాగుండేది. అలవాటులేనిపని చేయటానికి ఆత్మాభిమానం అడ్డొచ్చింది. పేక ముట్టుకోవద్దంటే అరవింద యేమనుకుంటుందో—భార్యాభర్తలమధ్య మనస్పర్థలు యెలాంటి వాతావరణాన్ని సృష్టిస్తాయో తనకు తెలుసు. చిన్నవాడయినా అమ్మ, నాన్నమధ్య అనవసరంగా తప్పుకున్న అపార్థాలను అర్థం చేసుకోగలిగాడు. అరవిందని తను కావాలని యేరికోరి చేసుకున్నాడు. కావాలంటే అరవింద కోసం ఆత్మాభిమానంగాదు యేదయినా వదులుకుంటాడు. తనది తప్పే—ఆరోజు రాత్రి పిలిచి వుంటే బాగుండేది. తనకిప్పుడెంత బాధగావుందో అరవిందకి తెలియదు. ఇంతవరకు క్యాంపుకు వస్తే యిన్నిసార్లు పనిలో యెంతో హాయిగా వుండేవాడు. ఈసారెందుకో యిందాక మొక్కల్ని చెక్ చేస్తుంటే యెందుకో తలపైకెత్తి ఆకాశంలోకి చూశాడు. అక్కడ తేలిపోతున్న తెల్లమబ్బులు అరవిందని జ్ఞాపకం తెచ్చాయి. దూరంగా కొండలు, చుట్టూ అడవి కుడివైపు కొండమీదుగా వున్న డాక్ బంగళా—ఆబంగళా పిటగోడదగ్గరగా అరవిందని నిలబెట్టి జట్టంతా విరబోసి భుజాలమీదుగా, జారిపోతుంటే చూస్తున్న భంగిమలో ఫోటో తీస్తే యెంత బాగుంటుంది. విరబోసుకున్న ప్రకృతికన్యతో ఆడుకోవటానికి వచ్చిన అందాలరాకుమారిలా వుంటుంది కాబోలు.

"సర్. యిటు యింక ఆ పేమీ లేవుగా" చిక్కుపడివున్న ముళ్ళ మొక్కలవైపు పరధ్యానంగా వెళ్ళిపోతున్న తనని పక్కనున్న రేంజి ఆఫీసర్ యీలోకంలోకి తెచ్చాడు. వులిక్కిపడి తను చుట్టూ చూశాడు. ఫీల్డులో సగభాగం దాటి యితరులకు వచ్చేశాగా తన కన్నీ చూస్తున్నాడనుకుంటున్నాడు గాబోలు—శేఖరం మొహం అనుకోకుండా యెఱ్ఱబడింది. చాలని చెప్పి బంగళాకి తిరిగి వచ్చేశాడు. రాజయ్య అన్నీ సిద్ధం చేశాడు. మాసారి అరవిందని తీసుకుని తప్పకుండా యిక్కడకు రావాలి. కొండలు గుట్టలంటే తనకి చాల యిష్టమని యెన్నోసార్లు అంది. దూరంగా కొండలమీదనుంచి అస్తమిస్తున్న సూర్యుణ్ని చూస్తూ అనుకున్నాడు శేఖర్. జీప్ యింటిముఖం పట్టింది. సౌందర్యాన్ని నింపుకున్న అడవి వీడ్కోలు యిచ్చింది. దారికిరువైపులా నిలబడ్డ పెద్ద వృక్షాలు చిరునవ్వుతో పక్కకు తప్పుకుంటున్నాయి. పూసిన యెఱ్ఱ తంగేడు చెట్టుమీద కూర్చున్న పిట్టయేదో అందరాని భావంలో తనలో తను కూనిరాగం తీసుకుంటోంది. హమ్మయ్య—తృప్తిగా వెనక్కి జారగిలబడ్డాడు శేఖరం.

* * *

"నీకు తెలియదు సుమిత్రా. ఒకటిగాదు రెండుగాదు [illegible] సర్ది చేశాను. ఇంకా అందులో అర్థంగాని విషయమంటూ లేదు. అసలు తన స్వభావమే అంత. గబ్బు, పేకాట తప్ప మరొకటి తెలియదు. నేను నాన్నకు చెప్పేస్తాను యిహ అక్కడకు వెళ్లదలుచుకోలేదని. జీవితంలో పొరపాటున ఒక పొరపాటు చేసినంతమాత్రాన దిద్దుకోవటానికి వీలులేదా యేమిటి—నేను నిజంగా నిశ్చయం చేసుకున్నాను. ఇహ వెళ్ళను. నన్ను కండాచ్చేశాడు కాబట్టి తను యిక్కడికి రాడు. స్నేహితురాలి చేతుల్లో మొహం దాచుకుని" బాధ బాధగా ఆవేశంగా అంది అరవింద.

"మరి మీ నాన్న యేమన్నారు?"

గంటనుంచి మాట్లాడుతున్న స్నేహితురాలివంక అర్థంగానట్లు చూస్తూ అంది సుమిత్ర. హాయిగా లక్షణంగా అన్నీ వున్న భర్త దొరికినా సుఖపడలేని అరవింద తన దగ్గర వుద్యోగం చేసి సుఖపడగలదా? యే కారణాలవల్ల తనీ నిశ్చయానికి వచ్చానని చెప్పిందో అరవింద ఆ కారణాలు అంతగా లెఖ్ఖ పెట్టవలసినవిగా కల్పించలేదు సుమిత్రకి.

'నాన్న యేమంటారు—తెలుసుగా—నామాట కాదనరని. అతన్ని క్యాంప్‌నుంచి రానీ వుత్తరం రాస్తాను అన్నారు. డబ్బుతోను, హోదాతోను తనలాగ అందరూ తృప్తిపడరని అతనికి తెలిసి రావాలి." మొహం పైకెత్తుతూ అంది అరవింద.

"సరే—కాని వరి—పోస్ట్ అయితే ఖాళీ వుందనుకో. అయినా యీ వెల్‌ఫేర్ బోర్డు నీలాటి సుకుమారికి పనికిరాదని నా వుద్దేశం—నీకిక్కడ యే పోస్ట్‌కి నీకు జీపు అదీ యిస్తారు. నువ్వు వూళ్ళన్నీ తిరగాలి. మరి తిరగ్గలవా?"

"యెందుకు తిరగలేను? నేను మటుకు నీలా కావాలి?" స్నేహితురాలి కళ్ళలోకి చూస్తూ అంది అరవింద.

"యెలా అవుతావు? నేనే నువ్వయితే హాయిగా శేఖరం చెప్పినట్లు విని—యింట్లోనే వుండేదాన్ని—" నవ్వుతూ అంది సుమిత్ర. అరవింద మొహం తిప్పేసుకుంది. సుమిత్రకి తను అర్థంగాలేదు. శేఖరం ఒక్క పేకాటవద్దన్నాడనే కోపంతో తనువచ్చేసింది అనుకుంటోంది సుమిత్ర—అంతే. తనెవ్వరికీ అర్థంగాదు. అది తన గారదృష్టం. టీ తీసుకు రావటానికి వెళ్లిపోయిన సుమిత్ర వేపు చూస్తూ అనుకుంది అరవింద.

మొత్తానికి ఖాళీగావున్న ఆ వుద్యోగం తనకిప్పించేటట్లు చేస్తానని సుమిత్ర చేత వాగ్దానం చేయించుకుని గాని అరవింద యివతలకు రాలేదు. ఇంటికొచ్చేసిం తర్వాత జరిగిందంతా రాధకు వుత్తరం రాస్తూ కూర్చుండిపోయింది. వుత్తరం ముగింపులో యీ సంబంధం – వదులుకున్నా – స్నేహితులుగా తమిద్దరూ యెప్పటికీ వుత్తరాలు రాసుకుంటూ వుండటం తనకిష్టమని వ్రాస్తోంది అరవింద. చిరునవ్వుతో చిలిపిగా వుండే రాధంటే అరవిందకి యిష్టం యేర్పడింది. వుత్తరం అంటిస్తుండగా "అరవిందా. యెక్కడున్నావే?" వంటయింట్లోంచి బామ్మకంఠం ఖంగారుగా వినిపించటంతో చేతులో కవర్ని టేబిల్ మీద పడేసి అరవింద ఆదుర్దాగా యివతలకు వచ్చింది. యేమయింది? అసలే అనారోగ్యం మనిషి – వదంటే వినిపించుకోకుండా అడ్డమైన చాకిరీ చేస్తుంటుంది.

'చూడు-చూడు-అతనొచ్చాడు. యివేమిటి-క్యాంప్‌లో వున్నాడన్నావుగా-ఒకరవంకొక ముందు అగిన్నెలు తోమి యిలా బోర్లించు. చూడు సుబ్బులూ! వేడి నీళ్లకాగుకింద నిప్పువెయ్యి. చూడమ్మా అరవిందా – నువు కొంచం కాఫీచేసి అతనికివ్వు." అనుకోకుండా వచ్చిన శేఖరాన్ని చూసి ఆవిడ ఖంగారు పడ్తోంది. వచ్చినప్పటినుంచి అరవింద మాటలు వింటూనే వుంది మంచివాడేగాని కొంచం కోపిష్టి గూడనయ్యే. అయినా మగవాళ్ళకి ఆ మాత్రం కోపంలేకపోతే అందం యేముంటుంది. ఆయన బ్రతికుండగా. "అదేమిటే కొయ్యబొమ్మలా అలా చూస్తూ నిలబడ్డావు-నా మొహాన కోతులాడటం లేదుగా-మీ నాన్న యింకో, అరగంటకి కాని రాడు. చూడు-మంచినీళ్ళు కావాలో యేమిటో."

గుమ్మాన్ని చేత్తో పట్టుకుని అలాగే నిలబడిపోయిన మనవరాలి వంక చూస్తూ మందలించింది బామ్మగారు.

శేఖరం వచ్చాడు! వచ్చాడా? అరవింద గుండె ఒక్క క్షణం ఆగిపోయి రెట్టింపు వేగంతో కొట్టుకోవటం మొదలుపెట్టింది. యెందుకొచ్చినట్లు క్యాంప్ యింకా వుందిగా – తనిక్కడను వచ్చేసినటు శంభు వుత్తరం రాసాడా? లేకపోతె అన్నీ తన కిష్టంలేని పనులు చేసున్నావని నాన్నగారితో ఫిర్యాదు చేయటానికా? కాని యేం జరుగుతుందో చూడాం. తనేనా జవాబు చెప్పలేంది. అరవింద లోపలికి వచ్చి కాఫీ కలపటంలో నిమగ్నురాలయింది. మడిగట్టుకున్న బామ్మగారికి మంచినీళ్ళు తీసుకుని కుశలప్రశ్నలు వేయటానికి వెళ్లింది.

యేదో అవుతుంది, యేదో జరుగుతుంది- దానికి తను ధైర్యంగా నిలబడాలి అని తన్ని తను సిద్ధపరుచుకుని ఒళ్లంతా కళ్లు చేసుకుని ఆ క్షణంకోసం చూస్తున్న అరవిందకి రాత్రి 10 గం॥ దాటినా యేం జరగలేదు. నాన్న అంతకంటే-తను చెప్పినవన్నీ మర్చిపోయినట్లున్నాడు – పండక్కి వచ్చిన అల్లుడిలా మాట్లాడుతున్నారు. కావాలని క్యాంప్ క్యాన్సిల్ చేసుకున్నానని బొంబాయి పిన్నిని చూడటానికి అరవిందని గూడ తనతో తీసుకువెళ్లాలిగాబట్టి యిటు వచ్చానని చెబుతున్నాడు. అంతా నటన అనుకుంది తలుపు పక్కన నిలబడి వక్కలు కత్తిరిస్తున్న అరవింద.

వద్దంటున్నా వినకుండా లేనిపోని హడావుడిచేసి గదంతా అరగంటలో అలంకరించింది బామ్మ-తను విసుక్కుంటున్నా వినకుండా పెద్ద సన్నజాజిపూల దండ తెచ్చి తల్లో తురిమింది. అరవింద కెందుకో యేడుపొస్తున్నంత పనైంది. పోట్లాడటానికి సదంగా వెడుతున్నవాళ్ళు యిలా అలంకరించుకోవటం యేం బాగుంటుంది- అయినా తప్పదు- బామ్మది మొండిపట్టు – తనతో చెప్పకుండా వచ్చేసినందుకు శేఖర్‌కి సంజాయిషీ చెప్పుకోవాలి. తను అది సిద్ధంచేసుకునే వుంచుకుంది. యింక భయం దేనికి – తన మాటలకి అతని మొహం యెఱ్ఱబడ్తుంది. తనని నొప్పించేమాటలు వదువుకున్నావని, నోర్మూయ్యమని యెన్నయినా అనవచ్చు. వాటికి గూడ తను జవాబు చెప్పగలదు అహంకారం యెవరికో తనివాళ నిరూపించబోతోంది. ఆక్షణం యెంతత్వరగావస్తే అంత బాగుండు.

అరవింద యెదురుచూస్తున్న క్షణం రానే వచ్చింది. అంతా నిద్రపోయారు. రోజూ రాత్రి 11-00 గం॥ దాక గీత చదువుకునే బామ్మ యీరోజు అలసిపోయి కాబోలు త్వరగానే పడుకుంది. నాన్నగూడ నిద్రపోయినట్లేవుంది. కదలికలేదు. మంచినీళ్లు తీసుకొని అరవింద మెల్లిగా గదిలోకి అడుగు పెట్టింది. గదిలో శేఖరం కిటికీ రెక్కమీద చేయి ఆన్చి బైట వెన్నెల్లోకి చూస్తున్నాడు. తన అడుగుల చప్పుడు అతన్ని యీలోకంలోకి తీసుకురానందుకు అరవిందకు కోపంవచ్చింది. తనకేం భయంలేదు. తనే ముందు మాట్లాడుతుంది.

"క్యాంప్ యెందుకు కాన్సిల్ చేసుకున్నారు."

వులిక్కిపడ్డ శేఖరం వెనక్కుతిరిగి క్షణం సేపు అరవిందవైపు పరిశీలనగా చూశాడు. అదమిటి? అతని కళ్లు నవ్వుతూవున్నాయి.

(36-వ పేజీ చూడండి)

ఒక ఎడారిలో 99 ఉష్ట్రపక్షులు కలిసిమెలిసి జీవిస్తూ ఉండేవి. ఒకరోజున అవి ఇసుకలో తలలుదూర్చి కదలకుండా కూర్చున్నాయి. ఇంతలో ఎక్కడినించో ఇంకొక ఉష్ట్రపక్షి అటు వచ్చి "ఇక్కడ చాలా ఉష్ట్రపక్షులున్నాయనిచెప్పారే? ఒక్కటీ కనబడదేం?" అనుకుని వెళ్లిపోయింది.

# ★ మనసులో మాట

కోపంతో లేదేం - ఆ కనుబొమలు పంతో
మంతో వున్నప్పుడులా వున్నాయి గాని -
ముసుచుకుని దగ్గరగా లేదేం - యిదేమిటి -
తనతో ఆనాడు పోట్లాటకి రాలేదా? అవు
నవును - అతను యెందుకు వచ్చాడో ఆది
తనకు తెలుసు - తను తనూ [illegible] ధానాన్ని
గురించి కోపమొచ్చి లేక నువ్వే ముందు
మాట్లాడావు అనే గొప్పతనం చూపించు
తున్నట్లు కోపమొచ్చి.

"అరవిందా-" దగ్గిరగా వచ్చిన శేఖరం అరవిందని విదిలించుకోటానికి వీలు లేదన్నంత దగ్గరగా లాక్కున్నాడు. యేదో చెప్పబోయిన అరవిందని అతను మాట్లాడనివ్వలేదు. చెపుతున్నాడు. "క్యాంప్‌నుంచి యింటికి రాగానే నువ్వు లేవని కింభు చెప్పే సరికి యెంత నీళ్ళు కారిపోయానో తెలుసా - అసలు నేనలా వూహించుకో లేదు. రాత్రి కూడా వచ్చెయ్యలేదని తెలిసింది. క్షణం తోచలేదు. యెప్పుడూ లేంది - ఈ యిల్లు నాకు మొదటిసారిగా నిర్జీవంగా తోచింది. యెందుకు వచ్చేసావు నామీద కోపం అయితే? మరి ఆరోజు రాత్రి నా కోపం నీ కెంత పిచ్చియెక్కుతు మాసానో నీకు తెలియదు. కోపం వస్తే దగ్గరగా వచ్చి దండించాలి— చేసిన తప్పుకి శిక్ష విధించాలి కాని యిలా దూరంగా పారిపోయి వస్తావా? అబ్బ ఒక అరవింద నువ్వు జీవితంలో మళ్ళీ కళ్ళకు కన్పిస్తావా అన్పించింది."

తన భుజంమీద తల ఆన్చుకున్న అరవిందని మరింత దగ్గరగా తీసుకొంటూ అన్నాడు శేఖర్. అనుకొని యీ ప్రసంగంతో అరవింద అయోమయంలో పడిపోయింది. తను వూహించుకుందేమిటి- జరుగుతున్న దేమిటి - దీనికి తను సిద్ధంగా లేదు. యిది గాదు తను ఇన్ని రోజులనుంచి వూహించుకుంది ఇప్పుడేం చెయ్యాలి - యేమిటి - ఆ కంఠంలోని ఆర్ద్రత - ఛీ-ఛీ- తను మారిపోతోంది. తను కరిగిపోకూడదు.

"పేకాట వద్దని ఆ రోజు చాలకఠినంగా చెప్పాను కదూ! దానికి మంచిశిక్షే వేశావు గా. పేకాట యెందుకిష్టం లేదో చెప్పవా?" శేఖర్ తియ్యగా తన తల్లి పడిన బాధలన్నీ చెప్పసాగాడు. చివరికి వ్యసనాల పుట్ట అయిన తన భర్తని భరించ లేక తల్లి కృశించటం వర్ణిస్తుంటే అరవింద కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి.

ఇదా శేఖరంలో వున్న అసలు బాధ— మరి తనకెందుకు చెప్పలేదు శేఖరం ఇంకా చాలా చెబుతున్నాడు. కాని అరవిందకి అదేమీ విన్పించడం లేదు. ఏదో బాధ రాబోయి ఆగిపోయింది. ఏదో మహాప్రమాదం క్షణంలో జరగబోయి తప్పిపోయింది. తన కిప్పుడు శేఖరం అర్థం అయ్యాడు. యెంత ప్రశాంతంగా వుంది. తన చెవిదగ్గరగా అతని చేతికున్న గడియారం టిక్ టిక్ మనే చప్పుడు ఎంత మధురంగా వుంది. నిట్టూర్పు విడుస్తూ అనుకుంది అరవింద.

"అమ్మ బాధను అర్థం చేసుకున్నా గంభీరుడైన నాన్నని వేలెత్తి చూపగల ధైర్యం లేకపోయింది. అర్థం చేసుకున్న బాధని అనునయించటం అమ్మని యెలా కోదార్చాలో కూడ తెలియదు. అదో పిరికతనంగా అనిపిస్తుంది అరవిందా! అమ్మ పోయింది. నాకీ ప్రపంచమే శూన్యం అయిపోయినట్టు తోచింది. నాన్నకు భయపడి బంధువులు మా ఛాయలకి కూడా వచ్చేవారు కాదు. మొదట్నుంచి అన్నీ వున్నా అనాథలా యేకాకిగా జీవితానికి అలవాటు పడిపోయాను. ఆ తర్వాత నాలుగు సంవత్సరాల క్రితం నాన్న పోయారు. అమ్మ పోయిన తర్వాత కూడా ఆయన మారలేదు. పైగా యెక్కువయింది. నాన్నతో ఇన్ని బాధలు పడ్డ అమ్మ నన్ను వాటన్నిటికీ దూరంగా పెంచింది. చెప్పు - నిన్ను నిజంగా యేమైనా తిప్పిందా? కటువుగా చెప్పాను. నాకిష్టంలేని పనిని చేసిన వాళ్ళని అందరిలాగానే నిన్నూ కసురుకున్నాను. నీకు ప్రత్యేకత చూపించలేదు. దానికి నేను చాల బాధపడ్డాను. క్షమార్పణ కూడా కోరుకుంటున్నాను ఎరేనా!"

భుజంమీద తలాన్చుకున్న అరవింద తనవైపు తిప్పుకుంటూ అన్నాడు శేఖరం.

"నా కింతా తెలియదు. మీ కిష్టంలేని వాటిని యెందుకో వాళ్ళు తప్పని సరిగా అలవాటు చేసుకోవాలని నిరంకుశంగా ఆజ్ఞాపిస్తారనుకున్నాను. మీ కేవి ఇష్టమో, యేవి అయిష్టమో నా కెప్పుడయినా చెప్పారా? కనీసం మీ గురించి కూడా ఇంత బాధపడి తిరగ్గొట్టి చెప్పారా కాని—"

"అసలింతా నీతో చెప్పాల్సి వస్తుందని అనుకోలేదు. ముందుగా యేమని చెప్పమంటావు - నాన్న జూదగాడని లేక అమ్మ బాధపడిందనా? యివన్నీ చెప్పే నువ్వు నన్ను చులకనగా చూస్తావనుకున్నాను. నీ దృష్టి అందరిలాగే డబ్బు, గౌరవం, నగలు వీటి మీద వుందనుకున్నాను. కాని యీ రోజుల్లో నిన్ను చాల బాగా పరీక్షించేంతవరకు గాని నువ్వు వీటన్నిటికీ అతీతురాలివని తెలియలేదు. క్యాంప్‌కు వెళ్ళానన్నమాటే గాని క్షణం తోచలేదు. యెటు చూసినా నువ్వే జ్ఞాపకం వచ్చావు. పారిపోయి వచ్చేశాను." అరవిందని మరో సారి దగ్గరగా లాక్కుంటూ అన్నాడు శేఖర్.

"పోనీ యింటికి యింతకాలం వుండనుకుంటాం. మరి ఆరోజు క్లబ్‌కు తెల్లని చీర కట్టుకుని యెందుకు అలా గొడవచేశారు?" అమ్మయ్య కనీసం ఒక్కటయినా అడగ్గలిగాను అనుకుంది అరవింద మనసులో.

"క్లబ్ కా! యెప్పుడు?" అర్థం గానట్లు చూశాడు.

"అదే! ఆరోజు సుశీలతో వెళ్ళిన రోజున"

"ఓ! అదా-నేను విసుక్కుంది కోపం పడింది క్లబ్‌కు వెళ్ళావని గాదు సుశీలతో కలిసివెళ్ళావని. సుశీల విషయం నీకు తెలియదు. ఆ అమ్మాయితో నువ్వు కలిసి తిరగటం నా కిష్టంలేదు. ఒక్క సుశీలే గాదు దానిపు వాళ్ళంతా అంతే సంస్కారం పేరిట, నాగరికత పేరిట, వాళ్ళు చేసేపనులు నాకు చాల అసహ్యం. లోతుగా పరిశీలిస్తే నువ్వూ అసహ్యించుకుంటావు" అరవింద చేతి గాజుల్ని సవరిస్తూ అన్నాడు శేఖర్.

"అన్నీ మీరు మనసులో అనుకుంటే నాకెలా తెలుస్తుంది. నేనేమో మిమ్మల్ని మరో దృష్టితో చూస్తున్నాను"

"యే దృష్టితో" అరవింద కళ్ళలోకి ఆసక్తిగా చూస్తూ అడిగాడు శేఖర్.

'మీ కసలు ఆప్యాయత అంతఃకరణ అంటే యేమిటో తెలియదనుకున్నాను. ఆరోజు రాత్రి నేను నిద్రపోలేదు. పెళ్ళి కుండా వస్తే మీ అహంకారం మరింత పెరుగుతుందనుకున్నాను. కాని మీరు పిలవలేదు. పిలిస్తే బాగుండేది నేనింత బాధపడేదాన్ని గాదు." నా విరక్తి యెంతవరకు వచ్చేసిందో తెలుసా? యింకా మీ మొహంకూడా చూడకూడదనిపించింది ఆరోజు సుమిత్ర దగ్గరకు వెళ్ళి వుద్యోగానికి అప్లికేషన్ కూడా యిచ్చి వచ్చాను. ఆరోజు యిలా అనుకోకుండా మీరు రాకుండా వున్నట్లయితే నా కోపం గాఢంగా జరిగివుండేది. నేను వూహించిందివేరు. మీరు క్యాంప్‌నుంచి తిరిగి వచ్చి నేనులేనని చెప్పకుండా వెళ్ళి యిందుకు ఆగ్రహం పొందుతూ నాన్న పేర వుత్తరం రాస్తారనుకున్నాను అప్పటికి నేను యిక్కడ వుద్యోగంలో కూడా చేరిపోయి వుండేదాన్ని, ఇవంతా విరామంగా చెప్తూ మీకు వుత్తరం రాసేదాన్ని, కాని మీరు అనుకోకుండా వచ్చేశారు. నేను నిజంగా లేని పరిస్థితుల్లోకి లాక్కుపోయారు యెంత అమూల్యమైనవాటిని'

"అరవిందా!" శేఖర్ అస్పష్టంగా బాధగా అన్నాడు.

"నువ్వు దీనికియిప్పుడు బాధపడుతున్నావా?'

"లేదు లేదు. సంతోషిస్తున్నాను కళంక మనుకున్న దైన భగవంతుడికి చేతులెత్తి నమస్కరిస్తున్నాను. నిజంగా మీరు యీ రోజు రాకపోతే నేను ముందు ముందు చాల బా

పడేశాన్నేమో. మీకిష్టంలేనిపనులు నేను చేస్తున్నా ఒకవేళ చేస్తే - మీరిలా నన్ను దగ్గరగా తీసుకుని ఆప్యాయంగా వద్దని వారించండి అంతేగాని ... అంతేగాని — నా అభిమానాన్ని దెబ్బకొట్టవద్దు" శేఖర్ గుండెల్లో తలదాచుకుంటూ అంది అరవింద. తనని చిన్నపిల్లలా అలుకపోయిన అరవింద జుట్టు నిమురుతూ ఆప్యాయంగా అలాగే వుండిపోయాడు శేఖర్.

* * *

తెల్లవారిపోయింది అంతా చక్కబడి పోయింది అరవిందని తనవెంట తీసుకువెడానన్నాడు శేఖరం. తండ్రి అనుమానంగా కూతురువైపు చూశాడు - అంతలోనే తన వైపు చూస్తున్న అరవింద తలదించుకుని చిరునవ్వుతో అక్కడ్నుంచి లేచి వెళ్ళిపోయింది. తృప్తితో నిట్టూర్పు విడిచిన తండ్రి శేఖరంతో యిలా అన్నాడు:

"అరవింద కేమీ తెలియదు శేఖరం. ఆమె చిన్నపిల్ల మనస్తత్వం. అంతలో అలుగుతుంది — మళ్ళీ అంతలోనే ప్రసన్నం అవుతుంది. మరి నీకెలా వుంటుందో — మేదయినా నువ్వు దూరం ట్రిప్ వెళ్ళాల్సివచ్చినప్పుడు యిక్కడకు పంపేస్తూ వుండు. ఒక్కతే వుండలేకపోని అలోచనలన్నీ ఆలోచించుకుంటూ కూర్చుంటుంది." కళ్ళజోడు తీసి టేబిల్ మీద పెడ్తూ అన్నారాయన.

అంతవరకూ పేపరు చదువుతున్న శేఖరం పేపరు మడిచేసి 'యేం ఫర్వాలేదు. మీకా బెంగవద్దు నేను దూరం వెళ్ళాల్సివస్తే నాతో వెంటతీసుకు వెళ్తాను. అరవింద భార్యగా దొరకడం నా అదృష్టం అనుకుంటున్నాను."

సూటిగా గుమ్మంకేసి చిరునవ్వుతో చూస్తూ అన్నాడు శేఖరం. ఆ సాయంత్రం - కొత్త బట్టలలో కాళ్ళకి పసుపుతో తలనిండా పూలతో మెరుస్తున్న కళ్ళతో చిరునవ్వులు ఒలకబోస్తూ నేను వస్తున్నానని చెప్పటానికి వచ్చిన అరవిందని చూసి సుమిత్ర తెల్లబోయింది చేతుల్లో చూస్తున్న కాగితాలని అలాగే వదిలేసి నోరు తెరచి అరవిందని చూస్తూ వుండిపోయింది.

'ఆశ్చర్యంగా అనిపిస్తోంది కదూ! అవును. నాకూ అలాగే అనిపిస్తోంది. రాత్రి తను వచ్చారు. నేను చాల అపార్థం చేసుకున్నాను సుమిత్రా. అంతా చక్కబడింది. నాకే యిన్ని వున్నా నాకెందుకు వుద్యోగం. వుద్యోగాలు లేక బాధపడుతున్న మరొకరికి ఛాన్సు" సుమిత్ర పక్కన కూర్చుంటూ అంది అరవింద.

'యేం పిచ్చివాళ్లు - యింకా నయం చచ్చి చెడి వుద్యోగం యిప్పించాను కాదు. వదిలేసి చక్కాపోను ఆమె పరువైనా దక్కింది' అనుకుంది సుమిత్ర. ★


ఆయుర్వేదౌషధములు.

శాస్త్రీయముగాను, నమ్మకముగాను తయారుచేయు సంస్థ.

వేంకటేశ్వర ఆయుర్వేదనిలయం.

చింతలూరు.

ఆలమూరు పోస్టు ★ తూర్పుగోదావరిజిల్లా

ఆంధ్రదేశమందంతటను బ్రాంచీలు, ఏజన్సీలు కలవు.

హైదరాబాదు బ్రాంచి : 712, సెంట్రల్ బ్యాంక్ బిల్డింగ్స్.
సికింద్రాబాదు బ్రాంచి : 7-2-148 హిస్సామ్‌గంజి. పాత పోలీసుస్టేసు ఎదుట.

రీటా మీ కేశ సంబంధమైన సమస్యలను తొలగించును!

కేశములకు ఆకర్షణ చేకూర్చి నల్లగానూ, ఒత్తుగానూ పెంచును.



మనోహరమైన, నల్లని, నిడుపాటి కేశ సంపదగల శిరముకంటె అందమైనది వేరొకటి లేదు. దీనికి రీటాపై ఆధారపడండి....ఇంతేగాక ఇది బట్టతల, చుండ్రు, నెరయుట రానీయదు.

రీటాను కొబ్బరినూనె లేక మంచి నూనెలోగాని కలిపి, బాగుగా ప్రతిదినం రాయండి.

ప్రతిచోటా దొరకును




రీటా అందమైన కేశములను పెంచును.

వీటో కంపెనీ, మద్రాసు.

R.1-T6